


సోమవారం 12 జనవరి 2026 పేజీలు : 10

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా

# 'ప్రజాజ్యోతి'

- నిష్పక్షపాత వార్తలతో సమస్యల వెలికితీత
- పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



నర్సాపూర్/కౌడిపల్లి జనవరి 11 (ప్రజాజ్యోతి)

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిలా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కౌడిపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయం ప్రారంభించిన, అనంతరం 'ప్రజాజ్యోతి' పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలో పత్రికల పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా 'ప్రజాజ్యోతి' పత్రిక క్షేత్రస్థాయిలో ఉన్న సామాన్యుల సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ, పాలకుల దృష్టికి చేరవేయడంలో ముందుండటం అభినందనీయమని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి వార్తా కథనాలను అందిస్తున్న పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలపై గళం విప్పుతూ, సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

- క్యాలెండర్ ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ రాము యాదవ్
- ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉన్న ప్రజా జ్యోతి కొనియాడారు
- ప్రజలకు సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ వస్తున్న ప్రజా జ్యోతి పత్రిక దినపత్రికకు శుభాకాంక్షలు అన్నారు



మనోహరాబాద్, జనవరి 11 ( ప్రజా జ్యోతి)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామ సర్పంచ్ రాము యాదవ్ ఆదివారం, ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాము యాదవ్ మాట్లాడుతూ ఎన్నో కథనాలు ప్రజల ముందు వస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న ప్రజా జ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసమని ప్రజల కోసం జ్యోతిగా వెలిగేది వెలుతురించేదని గ్రామ సర్పంచ్ తెలిపారు. ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం శీర్షికలు ప్రచురిస్తూ అన్యాయాలను ఎండగాడుతో ముందుంటున్న ప్రజా జ్యోతి తెలుగు దినపత్రికకు ధన్యవాదాలు కొండాపూర్ గ్రామ సర్పంచ్ రాము యాదవ్ అన్నారు. ప్రజల్లో మెదులుతూ ప్రజల పక్షాన ఉండాలని ప్రజా జ్యోతిని ఎల్లప్పుడూ ఆపేక్షిస్తామని ప్రజా జ్యోతి అంటే మాకు ఒక దిక్సూచి అని కథనాలతో పాటు శీర్షిక ఎన్నో ప్రజల్లోకి తీసుకెళ్తున్న ప్రజా జ్యోతి తెలుగు దినపత్రికకు క్యాలెండర్ ఆవిష్కరించడం నాకు ఎంతో గర్వంగా ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బద్రి మాధవి వెంకటేష్ యాదవ్, గోదా రాధిక మధు యాదవ్, చాకలి సత్యనారాయణ, భాస్కర్ యాదవ్, చింతల బాబు ముదిరాజ్, మన శ్రీకాంత్ యాదవ్, చింతల రేణుక శేఖర్ ముదిరాజ్, కాల్ మీ బాలమని ఆంజనేయులు యాదవ్, ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. వీరితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండానే అక్రమంగా

# నిర్మించిన ఫామ్ హౌస్




- కోర్టు కేసు, ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న ఆగని పనులు.
- అనుమతులు లేకుండా వేసిన బోర్ ను సంబంధిత అధికారులు సిజ్ చేయాలి.
- విద్యుత్ అధికారుల అనుమతులు లేకుండా బోరు మోటర్కు కరెంటు చోరీ
- మన్నాన్పల్లి గ్రామ 189 సర్వే నెంబర్ లో అక్రమణ.

కొండాపూర్ ప్రజా జ్యోతి

ప్రధాన రహదారి పక్కనే దాదాపు ఎకరాకు 4 నుండి 5 కోట్ల విలువై ఉన్న భూమి మండల పరిధిలోని మన్నన్ పల్లి గ్రామం సర్వేనెంబర్ 189 హైదరాబాద్కు చెందిన ఇద్దరు ప్రైవేట్ వ్యక్తులు పక్క పక్కన భూములు కొనుగోలు చేశారు. పది నెలల క్రితం ఇద్దరి మధ్య ప్రహరీ గోడ, భూమి కొలతల విషయంలో ఒకరిపై ఒకరు( కొలన్ నవీన్ & ఆర్. కే. రామకృష్ణ) తరచు గొడవలు పడడంతో పోలీసులను ఆశ్రయించగా ఇరువర్గాల పైన కేసులు నమోదు చేశారు. ఒకరిపై ఒకరు ఇంజక్షన్ ఆర్డర్ వేసుకున్నారు.

### అనుమతులు లేకుండానే విద్యుత్ చోరీ

కోర్టు కేసు,ఇంజక్షన్ ఆర్డర్ ఉండగా ఈ నెల 10న అనుమతులు లేకుండా వేసిన బోరును నడిపించడానికి విద్యుత్ అవసరం వచ్చింది. విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండానే భూ యజమానులు ప్రైవేట్ వ్యక్తులతో కరెంటు చోరీ చేసుకుని బోరు మోటర్‌ను నడిపిస్తున్నారు. అనుమతులు లేకుండా విద్యుత్ చోరి చేసిన యజమాని పైన,విద్యుత్ బిగించిన వారిపై సంబంధిత విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



అనుమతులు లేకుండానే విద్యుత్ చోరీ

## గ్రామస్తుల 'విద్యుత్' కష్టాలకు చెక్..!

**– సర్పంచ్, ఉప సర్పంచ్ చొరవతో సమస్యకు పరిష్కారం**



నర్సాపూర్ జనవరి 11 (ప్రజాజ్యోతి)

గ్రామంలోని పలు వార్డుల్లో పట్టి పీడిస్తున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. నూతనంగా గెలుపొందిన సర్పంచ్ సరిత మహేష్, ఉప సర్పంచ్ పెంటయ్య ప్రత్యేక చొరవతో గ్రామంలోని 7, 8 మరియు 9 వార్డులకు కొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను మంజూరు చేయించారు. గత కొంతకాలంగా ఈ వార్డుల్లో కేవలం 15 న్యూ సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో లో–ఓల్టేజీ సమస్య తలెత్తేది. గృహోపకరణాలు పని చేయక, రాత్రి వేళల్లో చీకటిలో మగ్గుతున్నామని గ్రామస్తులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన సర్పంచ్, ఉప సర్పంచ్.. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి పాత ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 25 న్యూ సామర్థ్యం కలిగిన నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు. హర్షం వ్యక్తం చేసిన వార్డు ప్రజలు కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో విద్యుత్ సరఫరా మెరుగుపడటమే కాకుండా, లో–ఓల్టేజీ సమస్య శాశ్వతంగా తీరిందని 7, 8, 9 వార్డుల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించిన సర్పంచ్ సరిత మహేష్, ఉప సర్పంచ్ పెంటయ్యలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపాలిటీ ఓటర్ లిస్ట్ పరిశీలించిన కలెక్టర్





మెదక్ (ప్రజాజ్యోతి) 11 జనవరి

జిల్లా కేంద్రంలో గల మున్సిపాలిటీని ఆదివారం జిల్లా కలెక్టర్ సందర్శించి ఓటర్ జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రక్రియ ఏ సమయంలోనైనా విడుదల కావచ్చుని దానికి సంసిద్ధంగా ఉండాలన్నారు. ఓటర్ జాబితా తయారీలో ఎన్నికల నిబంధనలను పాటించినట్లు వివరించారు.ఎట్టి పరిస్థితు ల్లోనూ సమస్యలకు తావు లేకుండా విధులు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో టౌన్ ప్లానింగ్ అధికారి భూపతి, మేనేజర్ భవాని, ప్రభాకర్ సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్మించిన ఫామ్ హౌస్

-మొదటిపేజీ తరువాయి

**అనుమతులు లేకుండానే అక్రమంగా ఫామ్ హౌస్ నిర్మాణం**

హైదరాబాదుకు చెందిన ఆర్. కె. రామకృష్ణ మనసంపల్లి గ్రామ 189 సర్వే నెంబర్లో భూమి కొనుగోలు చేశారు. ఆ తర్వాత గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండానే నాలా కన్వర్షన్ చేయకుండానే రెండంతస్తుల ఫామ్ హౌస్ ఏర్పాటు చేశారు.

**మూడు నోటీసులు జారీ చేసిన ఆగని అక్రమాలు**

గతంలో ఈ ఫామ్ హౌస్ పై వరుస కథనాలు వార్తా పత్రికలలో రాయగ గ్రామ పంచాయతీ కార్యదర్శి మూడు నోటీసులు జారీ చేశారు. నోటీసులకు ఎలాంటి ఎలాంటి సమాధానమివ్వకుండా నిర్లక్ష్యంగా ఉన్న భూ యజమాని పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అంటున్నారు.



**నాలా కన్వర్షన్ లేకుండానే రెండంతస్తుల ఫామ్ హౌస్**

వ్యవసాయ భూమిని నాలాకన్వర్షన్ చేయకుండానే రెండంతస్తుల ఫామ్ హౌస్ కట్టుకున్నారు. రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండానే కోర్టు కేసు, ఇంజక్షన్ ఆర్డర్ ఉండగా బోరు వేసి మోటర్ బిగించి తోట ఏర్పాటు చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండా చేపట్టిన అక్రమ ఫామ్ హౌస్ నిర్మాణం పై అలాగే బోరును స్వీచ్ చేయాలని గ్రామస్తులు కోరారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీ అధికారులు మండల పరిధిలోని మనసానిపల్లి గ్రామంలో అక్రమంగా అనుమతులు లేకుండా కోర్టు కేసు ఉన్న సైతం పక్కనపెట్టి సజావుగా పని నడిపిస్తున్న వారి పై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## యువత వదలి క్రీడావైపు వెళ్లాలి సిక్స్ కొట్టి మ్యాచ్ ప్రారంభించిన ఎస్ ఐ కోటేశ్వరరావు

నారాయణఖేడ్ జనవరి 11 (ప్రజా జ్యోతి)

సంగారెడ్డి జిల్లా మాయి కోడ్ లో ఫ్రెండ్స్ క్రికెట్ అసోషియేన్ గ్రామ సర్పచ్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ఆదివారం మనూర్ ఎస్ ఐ కోటేశ్వరరావు రెండవ రోజు పోతు గుడ్డం గ్రాండ్‌లో తొలి బంతికి సిక్స్ కొట్టి క్రికెట్ అభిమానులకు ఆశ్చర్య పరిచారు. ఈ సందర్బంగా మనూర్ ఎస్ ఐ కోటేశ్వర రావు మాట్లాడుతూ....యువత క్రీడాలో రానిచ్చి మంచి పేరు తెచ్చుకోవాలని మనూర్ ఎస్సై కోటేశ్వరరావు అన్నారు ఆదివారం మైకొడ్ లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. పండుగ సందర్భంగా ఇలాంటి టోర్నమెంట్ నిర్మించడం అభినందనీయం అని పేర్కొన్నారు. చెడు వ్యసనాలు పడకుండా క్రీడ పరంగా ముందుకు రావాలన్నారు. సంక్రాంతి పండగ లో యువతకు ఉత్తేజపరిచేందుకు గ్రామా సర్పంచ్ కరణం కృష్ణ, 40 క్రికెట్ టీంలు పోటీపడే విధంగా ఏర్పాటు చేశారు.



మొదటి బహుమతి స్పాన్సర్ సహస్ర బిల్డర్ ఎండి కె శంకర్, రెండొవ బహుమతి కె .శివశంకర్ ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహుకులా కోరిక మేరకు వారు స్పందించారు. శనివారం రోజు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. 10న మాయి కోడ్‌లోని క్రికెట్ గ్రౌండ్ లో టాస్ వేసి ఆటను ప్రారంభించారు. ఈ సందర్బంగా సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ.. యువతకు క్రికెట్ చాలా అవసరం, ఎందుకంటే ఇది శారీరక దృఢత్వం (ఓర్పు, సమన్వయం, కండరాల బలం), మానసిక ఎదుగుదల (ఏకాగ్రత, వ్యూహాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం), సామాజిక నైపుణ్యాలు (టీమ్‌వర్క్, నాయకత్వం, క్రమశిక్షణ),




ఆత్మవిశ్వాసం, ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుతుంది, ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వేస్తుంది అన్నారు.ఇట్టి కార్య క్రమంలో ఫ్రెండ్స్ క్రికెట్ టీం సభ్యులు రాజ్ శేఖర్ , ,ఉమాకాంత్ ,విజయ్ సంగారెడ్డి ,ఉప సర్పంచ్ మల్లన్నా ,మాజీ సర్పంచ్ సుధాకర్ ,చంద్రకాంత్ ,ఈశ్వరప్ప ,వామన్ రావు ,శివకుమార్ ,బి .విజయ్ ,బి నగేష్ ,శివాజీ ,సుభాష్ పలువురు యూవత ,గ్రామా పెద్దలు పాల్గొన్నారు

# ఫోటో ఫన్ సంస్థల ఆధ్వర్యంలో టేక్మాల్‌లో పతంగుల పోటీలు

టేక్మాల్ (ప్రజాజ్యోతి) జనవరి11 :



సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కారించుకొని మండల కేంద్రమైన టేక్మాల్ పట్టణంలో ఈ నేల 13వ తేదీ ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఫోటో ఫన్ సంస్థల ఆధ్వర్యంలో పతంగుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫోటో ఫన్ సంస్థల అధినేత, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ కమిటీ చైర్మన్ షేక్ మజ్జార్ తెలిపారు. ఫోటో ఫన్ సంస్థల యాజమాన్యం షేక్ మజ్జార్, షేక్ మక్సూద్ (బాబా) షేక్ ఆసీఫ్ ఆద్వర్యంలో పతంగుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పతంగుల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి ఐదు వేల రూపాయలు, రెండో బహుమతి మూడు వేల రూపాయలు, మూడవ బహుమతి రేండు వేల రూపాయలు నగదు బహుమతి ఉంటుందని అన్నారు. పతంగుల పోటీలను టేక్మాల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్,ఉప సర్పంచ్ మేకలకాడి శంకరయ్య , పాలక వర్గం సభ్యులు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మ రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు సుబేదార్ మాన్ కిషన్,ఆకులపల్లి పాపయ్య, భక్తుల కిషోర్ ఆద్వర్యంలో ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ పతంగుల పోటీల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని షేక్ మజ్జార్ కోరారు.

# వీక్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

**- బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ**

**జహీరాబాద్, జనవరి 11( ప్రజా జ్యోతి న్యూస్ )**





క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ అన్నారు. ఆదివారం బాగారెడ్డి క్రీడా మైదానంలో ఖిజర్ యఫై గోల్డ్ కప్ 4 నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు చస్మొ ఉద్దీన్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, రాథోడ్ మోహన్ లతో కలిసి మ్యాన ఆఫ్ ది మ్యాచ్ బహు మతులను ప్రధానం చేశారు. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ కు ముఖ్య అతిధులుగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, మండల బీఆర్ఎస్ సర్పంచులు మాట్లాడుతూ ఖిజర్ యఫై గోల్డ్ కప్ తో జహీరాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి నగరం పేరు దేశంలో మారుమోగుతుందని, దేశం నలుములల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యఫై చొరవ చూపడం అభినందనీయం అని, దేశంలో ఎక్కడ లేని విదంగా ఒక వ్యక్తిగత టౌర్ని ఇంత పెద్ద మొత్తం 7 లక్షల విన్నర్, 4 లక్షల రన్నర్ ప్రైజ్ మనీతో టౌర్ని నిర్వహిస్తూ ఇక్కడి నుంచి ఆటగాళ్లను రంజి, జోనల్ స్థాయి ఆటల్లో ప్రమోట్ చెయ్యాలని అన్నారు. అస్రర్ సీసీ ఔరంగబాద్ మరియు నాయిమ్ ఎలెవన్ నిజామాబాద్ సీసీ మధ్య జరిగిన పోరులో టాస్ గెలిచి అస్రర్ సీసీ బ్యాటింగ్ ఎంచు కోవడంతో నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 178 పరుగులు చేయడంతో 179 పరుగుల లక్ష్యంతో బరిలోకి నిజామాబాద్ సీసీ జట్టు 19.2 ఓవర్లలో 153 పరుగులు చేసి అలౌట్ అవ్వడంతో అస్రర్ సీసీ 26 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సెమి ఫైనల్ కు అర్హత సాధించింది. 21 పరుగులు చేసి, 3 వికెట్లు సాధించడంతో హమీద్ రజా కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఇచ్చారు. రెండవ మ్యాచ్ లో జోహార్పా శేకపూర్ సీసీ మరియు డిసి ఎలెవన్ ఫరిద్ జట్ల మధ్య జరిగిన పోరులో శేకపూర్ సీసీ టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టనికి 224 పరుగులు చేయడంతో 225 పరుగుల లక్ష్యంతో డిసి బరిలోకి దిగి 20 ఓవర్లలో 201 పరుగులే చేయడంతో 23 పరుగులతో శేకపూర్ సీసీ విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. ముఖ్య అతిధులు తట్టు నారాయణ, మొహమ్మద్ చెష్మోద్దీన్ ,చల్లా శ్రీనివాస్ రెడ్డి ,రాథోడ్ మోహన్ చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రాఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం మరియు అదనంగా తట్టు నారాయణ వారి సోదరుడు తట్టు విశ్వనాథ్ లు శేఖాపూర్ జట్టుకు పది వేయిల రూపాయలు నగదు రివార్డును సైతం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సురేష్ ,తులసి దాస్ గుప్తా, ప్రభాకర్, శ్రీకాంత్, ఫైయాజ్, సాయిరెడ్డి, బూడిదిపాడు రాజు, సన్నీ, శ్రీకాంత్, ప్రభు ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మీడియా ఇంచార్జ్ మహేబూబ్ అలీ, అదం యఫై, అబుద్ యఫై, తహ యఫై, నిర్వాహకులు మాక్సుద్ అలీ, మొహమ్మద్ అలీ, రాంచరణ్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, తయ్యబ్ అలీ, జయచంద్ రాథోడ్, విజయ్ రాథోడ్, మొహమ్మద్ జుబేర్, మొహమ్మద్ అమెర్, మొయిజ్ లష్కరి, అబ్దుల్ మజీద్, అమీర్ రేగుండా, శ్రీనివాస్ ముదిరాజ్, హిరు రాథోడ్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మొహమ్మద్ అబ్దుల్ వహీద్, రాకేష్ పబ్బతి తదితరులు పాల్గొన్నారు ప్రధానం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, సాయిరెడ్డి, బూడిది పాడు రాజు, సన్నీ, శ్రీకాంత్, ప్రభు ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మీడియా ఇంచార్జ్ మహేబూబ్ అలీ, అదం యఫై, అబుద్ యఫై, తహ యఫై, నిర్వాహకులు మాక్సుద్ అలీ, మొహమ్మద్ అలీ, రాంచరణ్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, తయ్యబ్ అలీ, జయచంద్ రాథోడ్, విజయ్ రాథోడ్, మొహమ్మద్ జుబేర్, మొహమ్మద్ అమెర్, మొయిజ్ లష్కరి, అబ్దుల్ మజీద్, అమీర్ రేగుండా, శ్రీనివాస్ ముదిరాజ్, హిరు రాథోడ్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మొహమ్మద్ అబ్దుల్ వహీద్, రాకేష్ పబ్బతి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే ఫ్లైఓవర్ బ్రిడ్జి పై పోతున్న ఆర్టీసీ బస్సులు

**- స్పందించని హైదరాబాద్ 2 డిపో మేనేజర్**

**అల్లాదుర్గం జనవరి 11(ప్రజాజ్యోతి)**




అల్లాదుర్గం నేషనల్ హైవే బ్రిడ్జ్ లపై బస్సులు వెళ్తున్నప్పటికీ ప్రయాణికులు ఇబ్బంది పడుతుంటే ఆర్టీసీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ఏర్పాటు చేసిన తర్వాత మహిళ ప్రయాణికుల ఆదరణ తిరగడంతో ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు, వివిధ పనుల నిమిత్తం అల్లాదుర్గం ఐబి చౌరస్తా నుండి వివిధ మండలాల నుండి నిత్యం వందలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారు. ఎప్పుడూ రద్దీగా ఉండే ఈ చౌరస్తాలో హైదరాబాద్ 2 డిపో కు చెందిన ఆర్టీసీ బస్సులు అల్లాదుర్గం సర్వీస్ రోడ్డు నుండి వెళ్లకుండా ఫ్లైఓవర్ బ్రిడ్జి పైనుండి బస్సులు వెళ్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులు నడుపుతుండడంతో ఈ పథకాన్ని మహిళలు ఉపయోగించు కుంటున్నారు. ఐబి చౌరస్తా నుండి వట్టిపల్లి, రేగొడ్, తో పాటు అల్లాదుర్గం మండలం నుండి ఆయా గ్రామాల ప్రజలు ఈ చౌరస్తా నుండి ప్రయాణిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఐబి చౌరస్తాలో బస్సులు ఫ్లైఓవర్ నుండి వెళ్తుండడంతో ప్రయాణికులు గంటల తరబడి బస్సుల కోసం ఎదురు చూడవలసి వస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ 1 హైదరాబాద్, డిపో 2 మేజర్‌కు వివరణ కోరెందుకు ప్రయత్నించగా స్పందించక పోవడం విడ్డూరం ఆర్టీసీ ఎండి స్పందించి ఫ్లైఓవర్ నుండి వెళ్లకుండా ఐబి చౌరస్తా సర్వీస్ రోడ్ల నుండి వెళ్లేలా చూడాలని చూడాలని ఆయా మండలాల ప్రయాణికులు కోరుతున్నారు.

## గ్రామ అభివృద్ధి అడుగుల్లో మన్సన్ పల్లి.

**- పారిశుద్ధ్యం పనులు పూర్తిచేసిన పంచాయతీ పాలకవర్గం.**



**కొండాపూర్ ప్రజా జ్యోతి**

స్పెషల్ ఆఫీసర్ల పాలనలో గ్రామంలో పేరుకుపోయిన చెత్త, మోరీలు, ఇళ్ల మధ్యన పిచ్చి మొక్కలు వంటి పనులు పడకేశారు. నూతనంగా ఎన్నికైన పంచాయతీ పాలకవర్గం ఆదివారం 10మంది కూలీలతో గ్రామంలో ఉన్న ప్రతి వార్డులో పారిశుద్ధం పనులు ప్రారంభించి మోరీలు, ఇళ్ల మధ్యన పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను శుభ్రం చేసి గ్రామాన్ని శుభ్రపరచారు. వీధిలైట్లకు అడ్డంగా ఉన్న చిన్న సన్నపాటి కొమ్మలను తొలగించి నేడు లేదా రేపు గ్రామ గేటు నుండి గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తామని గ్రామ సర్పంచ్ సి. రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి నమ్మి ఓటు వేసిన గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుద్ధ్యం కానీ మంచినీటి విషయంలో గానీ వీధిలైట్ల విషయంలో గానీ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

# ప్రచురణార్థం

**- జిల్లాలో సత్ఫలితాలు నిచ్చిన దుప్పట్ల సేకరణ పంపిణీ డ్రైవ్ కలెక్టర్**

**- 17 బీసీ హాస్టల్స్‌కు,06 ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ కు జిల్లాలో మొత్తం2498 బ్లాంకెట్స్ పంపిణీ**

**- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చలి నుండి రక్షణగా దుప్పట్ల అందించిన జిల్లా అధికారులకు ,వారి సిబ్బందికి కృతజ్ఞతలు..**

**- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు.**

**- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**- జిల్లాలో సత్ఫలితాల నిచ్చిన దుప్పట్ల సేకరణ పంపిణీ డ్రైవ్**

**మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 11:**



జిల్లా కలెక్టర్కు నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెల పడానికి వచ్చే జిల్లా అధికారులు, వారి సిబ్బందినీ పూల బొకేలు స్వీట్ బాక్సులకు బదులుగా విద్యార్థుల కు చలినుంచి రక్షణగా ఉండేందుకు, పంపిణీ చేయడానికి తీసుకురావాలని కోరడం జరిగిందనీ తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమానికి విశేష స్పందన రావడం జరిగింది. ఇప్పటివరకు 249 ఇయర్ దుప్పట్లను జిల్లా అధికారులు, వారి సిబ్బంది, కొన్ని స్వచ్ఛంద సంస్థలు జిల్లా కలెక్టర్కు దుప్పట్లు అందించారని తెలిపారు. వెంటనే 17 బీసీ, ఫ్రీ మెట్రిక్ హాస్టల్స్‌లోను, 15 56 విద్యార్థులకు, 6 ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో 932 మరి విద్యార్థులకు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇంత గొప్పగా స్పందించి, పెద్ద ఎత్తున బ్లాంకెట్ అందించిన మండల జిల్లా అధికారులకు వారి సిబ్బందికి, స్వచ్ఛంద సంఘాలకు, సామాజిక బాధ్యత తెలిసిన వ్యక్తులకు జిల్లాకలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## చైనా మాంజాను విక్రయిస్తే చర్యలు తప్పవు. సీఐ సుమన్ కుమార్.




కొండాపూర్ ప్రజా జ్యోతి
మండలంలో ఎక్కడైనా చైనా మాంజాను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ సుమన్ కుమార్ ఆదివారం హెచ్చరించారు. చైనా మంజా వల్ల మనుషులు, మూగజీవాలు మరణించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు కూడా గ్రామాలలో ఉన్న కిరాణా షాపుల్లో గాని,బహిరంగ ప్రదేశాల్లో గాని ఈ మాంజాను వినియోగించవద్దని కోరారు. ఎక్కడైనా విక్రయిస్తే పోలీసులకు సమాచారం అంది ఇవ్వాలని తెలిపారు. దీనిపై మండలంలోని అన్ని పతంగుల దుకాణాలు తనిఖీలు చేస్తామని పేర్కొన్నారు.

## ప్రజలకు పక్షులకు హాని కలిగించే చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు ఎస్ ఐ శ్రీశైలం



నారాయణఖేడ్ జనవరి 11( ప్రజా జ్యోతి)
ప్రజలకు. పక్షులకు హాని కలిగించే చైనా మాంజ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నారాయణఖేడ్ ఎస్ఐ శ్రీశైలం తెలిపారు. ఆదివారం నారాయణఖేడ్లోని పలు షాపులను ఆయన తనిఖీ చేశారు. చైనా మాంజా వాడటం వల్ల అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. గాలిపటాలతో పాటు పక్షులను కూడా ఎగరనివ్వాలని పేర్కొన్నారు. గాలిపటంతో రోడ్లపైకి రావద్దని అన్నారు. సెలవులలో ఇంటికి వచ్చిన పిల్లలపై తల్లిదండ్రులుగా నిఘా పెట్టాలని పేర్కొన్నారు.

## నేడు సికింద్లాపురంలో స్వాతి నక్షత్రం సందర్భంగా శ్రీ సుదర్శన లక్ష్మీ నారసింహ స్వామి హోమం, తిరుప్పావై సేవాకాలం



శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 11:
స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని నేడు (సోమవారం)సికింద్లాపురం (సోగందపురం) గ్రామ పరిధిలోని కొండపై ఉన్న శ్రీ లక్ష్మీ నారసింహ స్వామి వారి క్షేత్రంలో ప్రతి నెలా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా శ్రీ సుదర్శన లక్ష్మీ నారసింహ స్వామి హోమము భక్తిశ్రద్ధలతో నిర్వహించ బడుతోంది. ఈ కార్యక్రమం ఉదయం 10:00 గంటల నుండి ప్రారంభమై, స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమ కార్యక్రమాలు వైభవంగా జరగనున్నాయి, అదేవిధంగా ధనుర్మాసాన్ని పురస్కరించుకొని "తిరుప్పావై సేవా కాలం "ను కూడా భక్తి పరవశంగా నిర్వహిస్తున్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా భక్తులు స్వామివారి కృపకు పాత్రులవుతారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

# చెరుకు కూలి, రైతుల ఆందోళన.. వీఇవో, ఫీల్డ్ మాన్ కృష్ణారెడ్డి నిర్లక్ష్యం

- 15 రోజుల నుంచి చెరుకు రైతుల నిరీక్షణ....
- చిన్నా పిల్లలతో అవస్థలు పడుతున్నామని కూలి రైతు ఆవేదన....

సిర్గాపూర్ జనవరి 11(ప్రజాజ్యోతి):
సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని బీమాల్ పాడ్ గ్రామ చెరుకు రైతులు, కూలీలు ఆందోళన చేశారు. సరైన సమయంలో చెరుకు పంట పండించిన గిట్టుబాటు ధర అందక, అలాగే చెరుకు కొట్టి 15 రోజులైనా అధికారులు తీసుకొక వెళ్లకపోవడంతో పంట చేనులోనే ఎండిపోవడంతో ఎన్నో అవస్థలు పడుతున్నామని రైతులు కన్నీటి ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం చెరుకు కొట్టడానికి కూలీలు దూర ప్రాంతం నుంచి చిన్నపిల్లలతో వచ్చిన సరైన సమయంలో చెరుకు పోకపోవడం కూలి పడడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూలి రైతులు మాట్లాడుతూ...పొట్టకూటి కోసం కడుపు చేత పట్టుకొని చిన్న పిల్లలతో దూర ప్రాంతం నుంచి ఇక్కడికి చెరుకు కొట్టడానికి వచ్చామని ఇక్కడ చూస్తే కొట్టిన చెరుకును అధికారులు 15 రోజులైనా తీసుకు వెళ్లడం లేదని చెరుకు ప్రతిరోజు వెలితేనే మాకు కూడా ఇక్కడికి వచ్చినందుకు కూలి పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



చిన్నా పిల్లల్ని చంకలలో వేసుకొని చలి అని చూడకుండా లెక్కచేయకుండా కష్టం చేస్తున్నందుకు రెక్క ఆడితే గాని డొక్కని ఒడాని పరిస్థితి ఉంది కాబట్టి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందించి వెంటనే చెరుకును తీసుకెళ్లాలని కోరుతున్నామని రైతులు తెలిపారు. రైతులు మాట్లాడుతూ...తమ గ్రామంలో దాదాపు అప్పుడు 200 ఎకరాలు పండించే వాళ్ళమని ఇప్పుడు అది 70-80 ఎకరాలు చేరిందని 40 మంది రైతుల మనో ఆవేదనగా మిగిలిందని అన్నారు. ఒకప్పుడు అధికారులు పంట వేసే ముందు మీకు అన్ని సౌకర్యాలు కల్పించి గిట్టుబాటు ధర కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారని. ఇప్పుడు తీరా పంట చేతికి వచ్చేసరికి అధికారులు చేతు లెత్తేస్తున్నారని వీఈఓ శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణారెడ్డి కమిషన్ల కోసం కక్కృతి పడి రైతులను ఆగమాగం చేస్తున్నారని ఆవేదనన్ని వ్యక్తం చేశారు. వీరిద్దరూ కలిసి కమిషన్లు ఏవరిస్తే వాళ్లది చెరుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. రైతులు



చెరుకు కొట్టిన 24 గంటల్లో లేదా 48 గంటల్లో తీసుకెళ్లాల్సింది ఉండగా అది ఏది పట్టించుకోకుండా. చెరుకు కటింగ్ చేసిన వారం రోజులైనా అధికారులు లారీ ఏర్పాటు చేయకపోవడం అలాగే మీ చెరుకు ఇక్కడే ఎండిపోవడంతో తాము నష్టపోతున్నామని సరైన గిట్టుబాటు ధర కూడా రావడంలేదని ఆవేదాన్ని వ్యక్తం చేశారు. 24 గంటల్లో తీసుకెళ్తే 3780 వస్తుందని అదే లేట్ తీసుకో పోవడం వల్ల 2000 వరకు తగ్గుతుందని ఈ నష్టాన్ని రైతులే భరించవలసి వస్తుందని తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి చెరుకు రైతులకు న్యాయం చేయాలని కోరుతు న్నారు. సర్పంచ్ శకుంతల విట్టల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సలోమాన్, శివరాం గోండ, నరసింహారెడ్డి,బసిరెడ్డి, జైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, మల్ రెడ్డి, సంజీవరెడ్డి, అంజిరెడ్డి, ఉప్పరి భీమన్న, బేగరి మారుతి, ఇరిశెట్టి, నాగిశెట్టి, చంద్రప్ప, తదిత రైతులు పంట పొలంలో నిరసన తెలిపారు.

# ప్రజలకు సేవ చేస్తూ ఖేడ్ ప్రాంతశీలో నూతన చరిత్ర సృష్టిస్తున్న పోచమ్మ

- దీవెనలో గుల్లపు మచ్చేందర్ టీం

నారాయణఖేడ్ జనవరి 11 (ప్రజా జ్యోతి)
సంగారెడ్డి జిల్లా మనూర్ మండలం లోని బోరంచ లోని ప్రసిద్ధి చెందిన నల్ల పోచమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో ఆదివారం జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ కుటుంబ సమేతంగా, టీం సభ్యులు దర్శించుకుని నల్ల పోచమ్మ తల్లి దీవెనలు పొందారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి దర్శన అనంతరం మచ్చేందర్ మాట్లాడుతూ.. బోరంచ గ్రామంతో పాటు నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాల తో ఉండాలని, రైతుల పంట పొలాల్లో సిరులు పండాలని,యువతకు ఉద్యోగ అవకాశాలు పెరగాలని, అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో రానున్న రోజుల్లో బోరంచ గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని మచ్చేందర్ భరోసా ఇచ్చారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జీఎంఆర్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ పవిత్ర దర్శన కార్యక్రమంలో నూతన సర్పంచ్లు,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం అనంతరం అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలతో మచ్చేందర్ సన్నిహితంగా మాట్లాడి వారి సమస్యల ను తెలుసుకున్నారు .గ్రామ ప్రజలు ఈ సందర్భంగా గుల్లపు మచ్చేందర్ సేవలను కొనియాడుతూ, తమకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న నాయకుడిగా ప్రశంసలు కురిపించారు. నారాయణఖేడ్



ప్రాంతం ప్రజలకు సేవ చేస్తూ నూతన చరిత్ర సృష్టించాలని, పోచమ్మతల్లి దీవెన తప్పకుండా ఉంటదని నారాయణఖేడ్ ప్రాంతానికి పాలించే నాయకుడినిగా గుల్లపు మచ్చేందర్ ను కరుణించాలని నల్ల పోచమ్మ తల్లి గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మొక్కవోని దీక్షతో భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో చాప కిందినీరుల జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చందర్ నీరు పేదలకు అందిస్తున్న సేవలు నారాయణఖేడ్ ప్రాంతానికే ఆదర్శంగా నిలవడంతో ప్రజల హృదయాలలో గుల్లపు మచ్చేందర్ చెరగని ముద్ర వేసుకుంటున్నారు. శుభకార్యాల ఆహ్వానంలో గుల్లపు మచ్చేందర్కు రాజకీయ ప్రముఖులతో పాటు ఆయనకు స్థానం దక్కడం నిజంగా చరిత్ర పుట్టలో ఆయనకు స్థానం లభిస్తాదని ప్రజలలో జోరుగా చర్చ గుల్లపు మచ్చేందర్ రాజకీయ ప్రవేశంపై ప్రజలలో గుసగుస ఏ తీరానికి తీసుకెళ్తుందో నాని, ప్రజలు ఎదురుచూస్తున్నారు.

# పీడిత వర్గాల పోరాట యోధుడు వోభన్న

**– బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న పోరాటం వీరోచితం**

**– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ (ప్రజాజ్యోతి) జనవరి 11

: పీడిత వర్గాల పోరాట యోధుడు వోభన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. ఆదివారం వొడ్డె వొబన్న జయంతిని కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .వొడ్డె వొబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వోబన్న జయంతి సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు దుపట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పీడిత ప్రజలు ఆరాధ్య దైవం, ప్రజల సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు వొడ్డె వొబన్న అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. వొడ్డె వొబన్న సామాజిక సమానత్వం, శ్రమ విలువలు, ఐక్యతకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. సమాజంలోని పేద, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, యువత ఆయన ఆదర్శాలను అనుసరించి సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహిం చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి



సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారూ. బ్రిటిషోళ్ల పై వడ్డే ఓబన్న చేసిన పోరాటం వీరోచితమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ వడ్డే ఓబన్న 219వ జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ,వడ్డెర సంఘం ల ఆధ్వర్యంలో కలిసి కలెక్టర్ వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓబన్న చరిత్రను ఎంతో గొప్పదన్నారు అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని,కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగువారి ఆత్మగౌరవం



నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాలకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారింగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. బీసీ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుని వీరగాథను అందరు స్మరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు నూతన సంవత్సరం పురస్కరించుకొని బొకే లు, శాలువాలు లేకుండా విద్యార్థులకు ఉపయోగ పడే దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులను కలెక్టర్ అభినందించారు. మంచి పని కి తోడ్పాటునిచ్చారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి స్థలం కేటాయించాలని వడ్డెర సంఘం నాయకులు కలెక్టర్ ను కోరగా సానుకూలంగా స్పందించి స్థలం కేటాయించాలని అక్కడే ఉన్న అడిషనల్ కలెక్టర్ నగేష్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్ గౌడ్. జిల్లా సహాయ బిసి సంక్షేమ శాఖ అధికారి వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు దుర్గ సాయిలు జిల్లా గౌరవ అధ్యక్షులు పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, ఉపాధ్యక్షులు ఎల్లయ్య నాయకులు, సంపంగి, వల్లెపు శ్రీను,బిక్షపతి, నర్సింలు, మధు, ఎల్లం, శ్రీశైలం, వెంకట్, సంతోష్, అశోక్ రమేష్ పాపయ్య, వెంకట్, మహేష్, రాజు సంబంధిత అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు, వొడ్డె సంఘ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సరదా కావాలి ప్రమాదం కాదు

**– భద్రతతోనే సంక్రాంతి పండుగ సంబరాలు**

**– సంక్రాంతి సంబరాల్లో చైనా మాంజా మృత్యుపాశం**

**– రోడ్లపై ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి**

**– సీఐ రంగా కృష్ణ హెచ్చరిక**

వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 11

సంక్రాంతి పండుగను ప్రజలు ఆనందంగా, భద్రతతో జరుపుకోవాలని సీఐ రంగా కృష్ణ సూచించారు. చైనా మాంజా వినియోగం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరిస్తూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. సంక్రాంతి పండుగ సందర్భం గా గాలిపటాల ఆట పేరుతో చైనా మాంజా వినియోగం పెరిగి రోడ్లపై ప్రయాణించే అమాయకుల ప్రాణాలకు ముప్పుగా మారిందని తుప్రాన్ సీఐ రంగా కృష్ణ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, పాదచారులు చైనా మాంజా బారిన పడి తీవ్ర గాయాల పాలయ్యే ప్రమాదం ఉందని అన్నారు. ముఖ్యంగా రద్దీ రహదారులు, ఫ్లైఓవర్లపై ప్రయాణించే సమయంలో అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. నిషేధిత చైనా మాంజా గొంతు కోతలు, ప్రమాదాలకు కారణమవు తోందని , గతంలో అనేక ఘటనలు చోటు చేసు కున్నాయని గుర్తు చేశారు.చైనా మంజ వలన



గతంలో అనేక ప్రమాదాలు, ప్రాణ నష్టం జరిగిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రజలు సంప్రదాయ పత్తి దారంతోనే గాలిపటాలు ఎగరేయాలని సూచిం చారు ఎవరైనా చైనా మంజును విక్రయించినా,నిల్వ ఉంచినా, వినియో గించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ప్రజలు పండుగను ఆనందంగా, భద్రతతో జరుపు కోవాలని చైనా మాంజాను పూర్తిగా దూరంగా ఉంచి పోలీస్ శాఖకు సహకరించాలని సీఐవిజ్ఞప్తి చేశారు. ఈ సందర్భం గా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తి మార్గంతోనే తృప్తి శివ భక్తుల కోసం మైక్ సెట్ విరాళం నాగేష్ కుమార్ షెట్కార్, కే శ్రీనివాస్



నారాయణఖేడ్ జనవరి 11( ప్రజా జ్యోతి)

నారాయణఖేడ్ మండలం, చప్టా (కె) గ్రామంలోని గాల శ్రీమహాలింగేశ్వర స్వామి ఆలయంలో శివ మాల దీక్షలు నిర్వహించబడ్డాయి. శివస్వాముల కోరిక మేరకు, ఈ దీక్షల కోసం ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యుడు నాగేష్ కుమార్ షెట్కార్, పీసీసీ సభ్యుడు కే. శ్రీనివాస్ సుమారు రూ. 55,000 విలువైన మైక్ సెట్‌ను దీక్షలో పాల్గొన్న శివ మాల దీక్షదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దీక్షదారులు తమ అవసరాన్ని ముందుగా గుర్తించి, మైక్ సెట్ అందించినందుకు ఉమ్మడి మెదక్ జిల్లా:మాజీ ప్రణాళిక సభ్యులు నాగేష్ కుమార్ షెట్కార్, పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయ కార్యక్రమం దీక్షలు మరింత సజావుగా,అంతరంగవంతంగా నిర్వహించగలిగాయని వారు తెలిపారు. అంతేకాక, దీక్షకర్తలు పేర్కొన్నారు, ఈ సేవా కార్యక్రమం శివ భక్తుల సామూహిక ప్రయోజనానికి పెద్ద సహాయం చేసినదని, మరియు పరమశివుడి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ విధంగా, స్థానికులు, భక్తులు మరియు సమాజ సేవలో ముందుండే వ్యక్తుల ప్రయత్నాల వల్ల ఆలయంలో నిర్వహించిన శివ మాల దీక్షలు మరింత విజయవంతంగా మరియు సమర్థవంతంగా జరిగాయి.

## గూడూరు గ్రామపంచాయతీ నూతన పాలక వర్గానికి ముస్లిం వ్యాపారవేత్తల ఘన సన్మానం

శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 11:



శివ్వంపేట మండల కేంద్రం లోని గూడూరు గ్రామ పంచాయతీ నూతనంగా ఎన్నికైన పాలక వర్గాన్ని గూడూరు గ్రామానికి చెందిన ముస్లిం వ్యాపారవేత్తలు ఘనం గా సన్మానించారు.గ్రామ అభివృద్ధి దిశగా కలిసి పని చేయాలన్న సంకల్పంతో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ముస్లిం వ్యాపారవేత్తలు ఖాదర్ చాంద్ పాషా, అఫ్జల్ జిలానిస్ సాబ్, అస్రఫ్ మక్సుద్ తదితరులు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యుల ను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకవర్గం నిబద్ధతతో పని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిన్నారం స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, కొత్తపేట యాదా గౌడ్, మురళి, కాజా మియా, ఇబ్రహీం, బేగరి సాయిలు తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో సర్వమత సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడేలా అందరూ కలిసి ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం గ్రామంలో ఐక్యతకు, పరస్పర గౌరవానికి నిదర్శనం గా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# కొండ గుహలో నరసింహస్వామి

- వందల సంవత్సరాలుగా పూజలతో కొలువు
- స్వయంభుగా వెలిసిన స్వామి పక్కనే పాలసముద్రం
- రుణ రోగ పీడితులకు అపర్ణ హస్తం
- ప్రతి మాఘ అమాసకు స్వామి వారి తిరునాళ్ళు
- తన వైభవాన్ని తానే భక్తులతో చాటుతున్నాడు



రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 11

అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడై సృష్టి స్థితి లయ స్థితి కారకుడై జీవులను పోషించే దుహంకారులను శాసించే అవతార పురుషుడు శ్రీమహావిష్ణువు. మూడోవతారమైన నృసింహ అవతారం ఆహ గ్రో విగ్రహ సింహము నరుని అవతారంతో తన ప్రియ భక్తుడైన ప్రహ్లాదుని కాపాడుట కోసమే స్తంభమందు ఉద్భవించి హిరణ్యకశిపుని సంహరించి లోకాలకు శాంతి చేకూర్చిన నరసింహ స్వామి రాక్షస సంహారం తర్వాత శక్తి అనంత రూపంలో ప్రజ్వలీలగా ఆగ్రహాలను అంచుకోలేక పర్వతాలపై పాదాలు మోపాడు. ఆయన పాదం మోపిన ప్రతిచోట అతని యొక్క స్వరూపం విగ్రహరూపంలో వెలయడమే కాకుండా ఆ ప్రాంతం అంత అతని అనుగ్రహంతో విరసిల్లుతున్నది సింహాద్రి లో వరాహ నరసింహ రూపమున వెలిసిన కథ మనందరికీ తెలుసు.అలాంటి సంఘటనే రామాయంపేట పట్టణంలోని ఒక కొండ గుహలో స్వామివారు స్వయంభుగా నిలిచాడు. వెలిశాడని అతను వెలిసిన భూమిలో ఆ భూమి వారసులైన వారికి కలలు కనిపించి తాను కొండ గుహలో నిలిచాడని చెప్పడం స్వామివారికి కొండ గుహలోనే ఉంచి ఇప్పటివరకు పూజలు నిర్వహిస్తున్నారు పక్కనే పాలసముద్రం గా ఉన్న చెరువు ఆయన నిలిచింది అన్నదానికి ప్రత్యేక సాక్ష్యం స్వామివారిని నమ్మినవారు ఆ ప్రాంతం చుట్టుపక్కల్లో ఉన్న వారందరూ కూడా ఆయనకు మొక్కులు మొక్కి ఆయన కృపతో కలిగిన సంతానానికి నరసింహులు అనే పేరు ఎంతోమంది పెట్టుకోవడం ఈ యొక్క కొండ గుహ నరసింహస్వామి దయా కటాక్షమే స్వామి వారి వద్దకు వచ్చి కనీస ధ్యానము ఆయన పేరును ఉచ్చరిస్తూ అలా చేస్తూ ఉంటే ఎటువంటి వ్యాధినైనా తొలగించడమే కాకుండా రుణ రోగ విముక్తులను చేస్తాడు. ఇది ఇది అనుభవపూర్వకమైన భక్తుల పొందిన అదృష్టం అక్కడ ఎన్నో వందల సంవత్సరాల క్రితం నుండి నిలిచిన రావి చెట్టు మర్రి చెట్టు చింత చెట్టు ఆ రావి చెట్టుపై గరుడ పక్షి నిరంతరం నివాసం ఉండడం ఆ ప్రాంతంలో వివరించడం ప్రత్యేక ఆకర్షణ.ప్రతి మాఘ అమాసకు ఇక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు తిరునాళ్లు జరుగుతాయి ఆయన వైభవాన్ని భక్తుల ద్వారా తెచ్చుకోవడం మరో విశేషం రామాయంపేట పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు స్వామివారి కటాక్ష వీక్షణ కోసం సొంతంగా గర్భగుడి మరియు గుహ బండరాలకు ఆకర్షణీయ రంగులతో చిత్రీకరణ చేయించాడు రాతిమెట్లకు బదులుగా మెట్ల నిర్మాణం చేపట్టాడు.నేడు ఒక ప్రత్యేక శక్తివంతమైన యాగాన్ని ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. నవ కుండ త్మిక సుదర్శన నృసింహ యాగాన్ని పూజారులు వెంకటరమణ చారి తో పాటు రుత్వికులు పిలిపించి పెద్ద ఎత్తున పూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం. ఎంతోకాలంగా పురాతనంగా ఉన్న దేవాలయాన్ని పునరుద్ధరించడం అంతా స్వామివారి కృప కటక్షాలనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ఇద్దరు కూడా సతీ సమేతంగా పూజకు హాజరు కావడం అద్భుతమైన కార్యక్రమం కొనసాగుతున్నదని నాగరాజు తెలిపారు.

# ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి: సంక్రాంతి సెలవుల్లో దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్. ఐ. రవి గౌడ్.

కల్హే ర్. 11.జనవరి. ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లా లోని మండలం కల్హే ర్ పరిసర ప్రజా లకు పోలీసేల విజ్ఞప్తి సంక్రాంతి పండుగల సందర్భంగా ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేసి తమ సొంత ఊళ్లకు వెళ్లే సందర్భాలు ఎక్కువ. ఈ సమయంలో చోరీలను నివారించడానికి పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పండుగకు వెళ్లే ప్రజలు దొంగల బారిన పడకుండా ఉండటానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

ఇంటి భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

పోలీసులకు సమాచారం ఇవ్వండి: మీరు ఊరెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్‌లో తప్పకుండా సమాచారం ఇవ్వండి. ఇది పెట్రోలింగ్ బృందాలు మీ ఇంటిపై ప్రత్యేక నిఘా ఉంచడానికి సహాయపడుతుంది. పొరుగువారి సహకారం: మీ ఇంటిపై నిఘా ఉంచమని మీ ఇరుగుపొరుగు వారికి చెప్పండి. వారి సెల్ ఫోన్ నంబర్లు మీ దగ్గర ఉంచుకోండి. మీ ఇంటికి సంబంధించిన ఏవైనా అనుమానాస్పద విషయాలు ఉంటే వెంటనే మీకు తెలియజేయమని చెప్పండి.బంగారం, డబ్బు జాగ్రత్త: మీరు ఊరెళ్లేటప్పుడు ఇంట్లో ఎక్కువ డబ్బు, బంగారం ఉంచకుండా వాటిని బ్యాంకు లాకర్‌లో భద్రపరచడం ఉత్తమం. బీరువా తాళాలను ఇంట్లో పెట్టకుండా మీతో తీసుకెళ్లండి. సామాజిక మాధ్యమాలతో జాగ్రత్త: మీరు ఊరెళ్తున్నట్లు సోషల్ మీడియాలో, వాట్సాప్ స్టేటస్‌లలో పెట్టకండి. ఇది నేరగాళ్లకు మీ ఇల్లు ఖాళీగా ఉందని తెలియజేస్తుంది. లైట్లు వేసి ఉంచండి: ఇంటికి తాళం వేసినప్పుడు, ఇంట్లోని ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచడం మంచిది. అలాగే, తాళం బయటకు కనిపించకుండా డోర్ కర్టెన్ వేయండి.సీసీ కెమెరాల ఏర్పాటు: కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలను నివారించవచ్చు. ఈ విషయంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు సహకరించాలని పోలీసులు కోరుతున్నారు. అనుమానితుల పట్ల అప్రమత్తంగా ఉండండి: ఉదయం పూట పేపర్లు, పూల మొక్కలు అమ్మేవారి రూపంలో లేదా రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై నిఘా ఉంచండి. అలాంటి అనుమానితుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత:

పండుగ సందర్భంగా వచ్చే ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. నకిలీ ఐడీలు సృష్టించి మోసాలు చేసే సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్త వహించాలి. అపరిచిత లింకులు తెరవకండి: అవసరం లేకుండా వచ్చే మెసేజ్‌లలోని బ్లూ కలర్ లింకులను అస్సలు ఓపెన్ చేయవద్దు. లాటరీ తగిలిందని, గిఫ్ట్ వచ్చిందని, తక్కువ ధరకు వస్తువులు ఇస్తామని వచ్చే సందేశాలను నమ్మవద్దు. ఫిర్యాదుకు సహాయకారి: ఒకవేళ మీరు సైబర్ నేరానికి గురై డబ్బులు పోగొట్టుకుంటే, వెంటనే గంటలోపు 1930 కి ఫిర్యాదు చేస్తే డబ్బులు రికవరీ అయ్యే అవకాశం ఉంది.

అత్యవసర సహాయం కోసం:

సైబర్ నేరాల ఫిర్యాదు కోసం: 1930 (జాతీయ హెల్ప్‌లైన్), 112, 100, ఆన్‌లైన్ ఫిర్యాదు కోసం: డబ్ల్యూ. .సైబరక్రైమ్. గవర్నమెంట్. ఇన్ అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేయండి. పోలీసులకు ప్రజలు సహకరించాలని, నిరంతరం సమన్వయంతో ఉంటే చోరీలను నియంత్రించడం చాలా సులభం అని పోలీసులు పేర్కొన్నారు. సురక్షితమైన ప్రయాణం చేసి, జాగ్రత్తగా పండుగ జరుపుకోవాలని పోలీసులు కోరారు.

# నేటి నుండి మొదలు కానున్న కెపిఎల్ సీజన్-3

- ఈనెల 15 వరకు 4రోజుల పాటు జరగనున్న టోర్నమెంట్
- కెపిఎల్ లో భాగంగా రెండేళ్లుగా క్రికెట్, వాలీబాల్ క్రీడలు
- ఈ సంవత్సరం నుండి కెపిఎల్ లో జూనియర్ కబడ్డీ కూడా..
- సర్పంచ్ సునిత మహిపాల్ ఆధ్వర్యంలో సీజన్-3 నిర్వహణ

అందోలు, జనవరి11, (ప్రజాజ్యోతి):

యువకులంతా ఎప్పుడెప్పుడా అని ఉత్సాహంగా ఎదురుచూస్తున్న కేపీఎల్ సీజన్-3 నేటి నుండి ప్రారంభం కానుంది. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో ఈరోజు నుండి నాలుగు రోజులపాటు జరగనున్న కేపీఎల్ సీజన్-3 లో భాగంగా కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ క్రీడల పోటీలు సర్పంచ్ సునిత మహిపాల్ ఆధ్వర్యంలో జరుగుతాయని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో క్రీడల పట్ల యువకులకు ఉన్న ఆసక్తి మరో తరానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో సంక్రాంతి పండగ సందర్భంగా ప్రతీ సంవత్సరం గ్రామ స్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించాలనే సంకల్పంతో కొంతమంది యువకులు రెండు సంవత్సరాల క్రితం కేపీఎల్ (కన్సాన్ పల్లి ప్రీమియర్ లీగ్) ను ప్రారంభించి, కెపిఎల్ సీజన్-1, కెపిఎల్ సీజన్-2 లను విజయవంతంగా నిర్వహించారు. అయితే కేపీఎల్ సీజన్-1, సీజన్-2 లలో క్రికెట్, వాలీబాల్ క్రీడా పోటీలను మాత్రమే నిర్వహించారు. ఈసారి సీజన్-3 లో భాగంగా క్రికెట్, వాలీబాల్ క్రీడలతో పాటు జూనియర్ కబడ్డీ పోటీలు కూడా నిర్వహిస్తున్నారు.

క్రీడాకారులకు ఉచితంగా జెర్సీల పంపిణీ..

సీజన్-3 లో భాగంగా కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ క్రీడా పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సర్పంచ్ సునిత మైపాల్ కుమారుడు ప్రవీణ్ ముదిరాజ్ క్రీడాకారులకు జెర్సీలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మూడు క్రీడల్లో పాల్గొంటున్న సుమారు 180 మంది క్రీడాకారులకు టీం పేరు, టీం లోగో తో పాటు వ్యక్తిగత గుర్తింపుతో ప్రింట్ చేయించి క్రీడాకారులకు అందజేయడం విశేషం. జెర్సీ లతో పాటు క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి తగు చర్యలు తీసుకుంటున్నారు.

యువకుల్లో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడమే కేపీఎల్ ప్రధాన లక్ష్యం:

అనాదిగా గ్రామంలో క్రీడల పట్ల యువకులకు అమితాసక్తి ఉండేదని, చుట్టుపక్కల జరిగే టోర్నమెంట్ లలో గ్రామం నుంచి యువకులు పలు క్రీడల్లో పాల్గొని, క్రీడల పట్ల తమ ఆసక్తిని ప్రదర్శించే వారిని దానికి కొనసాగింపుగానే 'కన్సాన్ పల్లి ప్రీమియర్ లీగ్' ను ప్రారంభించాం. ఈ మాడ్రన్ యుగంలో




టెక్నాలజీతో పెనవేసుకుపోతున్న యువతను ఆటల వైపు మళ్లించాలనే ఉద్దేశంతో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామస్థాయి టోర్నమెంట్ ను ప్రారంభించి, గ్రామస్తుల సహకారంతో దిగ్విజయంగా రెండు సీజన్లు పూర్తి చేసి, మూడవ సీజన్ ప్రారంభించుకుంటున్నట్లు కేపీఎల్ నిర్వాహకులు బాలకృష్ణ, ప్రవీణ్, ప్రభు, కృష్ణ తెలిపారు. గత రెండు సీజన్ లలో కంటే భిన్నంగా ఈ సీజన్-3 లో క్రీడాకారులకు జెర్సీలు, క్రీడా ప్రాంగణంలో మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి యువకులు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. క్రీడల పట్ల గ్రామస్తులు, యువకులు చూపిస్తున్న ఆసక్తి భవిష్యత్తరానికి ఆదర్శంగా ఉంటుందని పేర్కొన్నారు.